

ఉత్తమ సేవలకు ప్రశంస

గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లాలో వివిధ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన అధికారులు, సిబ్బందికి కలెక్టర్ ప్రశంస పత్రాలు అందజేశారు. - 8లో..

గరిష్టం/కనిష్టం
32/22

వాతావరణం

ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. చల్లని గాలులు వీస్తాయి. పొగమంచు కురుస్తుంది.

న్యూస్‌రీల్

ముగ్గురు మున్సిపల్ కమిషనర్ల బదిలీ


ఎం.జస్వంత్ రావు


శ్రీనివాసరావు

ఒంగోలు సబర్బన్: జిల్లాలో పనిచేస్తున్న ముగ్గురు మున్సిపల్ కమిషనర్లను బదిలీ చేస్తూ రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ విభాగం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు జీఓ ఆర్టీ నంబర్-105ను విడుదల చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వై.శ్రీలక్ష్మి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దాదాపు 92 మందిని బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. రానున్న లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సొంత జిల్లాల్లో పనిచేస్తున్న వారిని బదిలీ చేశారు. అందులో భాగంగా ఒంగోలు నగర పాలక సంస్థ కమిషనర్‌గా పనిచేస్తున్న ఎం.వెంకటేశ్వరరావును వైఎస్సార్ కడప జిల్లా తాడిగడప మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ చేశారు. ఒంగోలు కమిషనర్‌గా గుంటూరు జిల్లా తెనాలి కమిషనర్‌గా పనిచేస్తున్న ఎం.జస్వంత్ రావును కేటాయించారు. గిద్దలూరు నగర పంచాయతీ కమిషనర్‌గా పనిచేస్తున్న వై.రామకృష్ణయ్యను వైఎస్సార్ కడప జిల్లా యర్రగుంట్లకు బదిలీ చేశారు. గిద్దలూరుకు తిరుపతి జిల్లా నాయుడు పేట కమిషనర్‌గా పనిచేస్తున్న వి.శ్రీనివాసరావును కేటాయించారు. చీమకుర్తి మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లాను నెల్లూరు జిల్లా ఆత్మకూరుకు బదిలీ చేశారు. చీమకుర్తికి నెల్లూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలో పనిచేస్తున్న ఎస్.ఈశ్వర రాజును బదిలీ చేశారు. అదేవిధంగా ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలో సెక్రటరీగా పనిచేస్తున్న ఎం.శ్రీలక్ష్మిని బదిలీ చేశారు. ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలో ఏఓగా పనిచేస్తున్న ఎం.అంజయ్యను కూడా బదిలీ చేశారు.

డీపీఆర్‌ఓగా రమేష్


కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న రమేష్

ఒంగోలు అర్బన్: డీపీఆర్‌ఓ (జిల్లా పౌర సంబంధాల అధికారి)గా ఏ రమేష్ బాధ్యతలు చేపట్టారు. నెల్లూరు డివిజనల్ పౌర సంబంధాల అధికారిగా ఉన్న ఆయన్ను పదోన్నతి కల్పించి డీపీఆర్‌ఓగా జిల్లాకు కేటాయించారు. గురువారం బాధ్యతలు స్వీకరించిన రమేష్ శుక్రవారం కలెక్టర్ దినేష్ కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. బాధ్యతలు స్వీకరించిన డీపీఆర్‌ఓను కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో డీఐపీఆర్‌ఓ గ్రేస్‌లినోరా, డివిజనల్ పీఆర్‌ఓ దుర్గాప్రసాద్ ఉన్నారు.

పోక్సో కోర్టు స్పెషల్ పీపీకి ప్రశంస


ప్రశంస పత్రం అందుకుంటున్న వెంకటేశ్వరరావు

ఒంగోలు సబర్బన్: ఒంగోలు పోక్సో కోర్టులో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పనిచేస్తున్న యనమల వెంకటేశ్వరరావు ఉత్తమ సేవలకు గాను జిల్లా అధికారులు ప్రశంస పత్రం ఇచ్చి అభినందించారు. ఈ మేరకు 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఒంగోలు పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్ పోక్సో కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కు ప్రశంసపత్రం అందించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పోక్సో కేసుల్లో దాదాపు 20కి పైగా కేసుల్లో 14 నుంచి 20 సంవత్సరాల వరకు ముద్దాయిలకు శిక్షలు పడేందుకు వెంకటేశ్వర్లు ప్రాసిక్యూషన్‌ను బలంగా వాదించటం వల్లనే సాధ్యమైందని జిల్లా అధికారులు ప్రశంసించారు.

సంక్షేమం..అభివృద్ధి

అదే మా పథం





ప్రతి ఇంటా సంతోషమే లక్ష్యం

- పేదింట ఆర్థిక స్వావలంబనే లక్ష్యంగా ముందుకు
- పేద పిల్లల ఉన్నత చదువులే ధ్యేయం
- గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ప్రజల చెంతకు పాలన
- వెలిగొండ ప్రాజెక్టు రెండో టన్నెల్ పూర్తి
- తాగు, సాగునీరు కోసం నిరంతరం కృషి
- జిల్లా సమగ్రాభివృద్ధే దిశగా అడుగులు
- పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో గౌరవ వందనం స్వీకరించిన కలెక్టర్ దినేష్‌కుమార్
- ఘనంగా 75వ గణతంత్ర దిన వేడుకలు


కుమార్తెతో కలెక్టర్


కుమారుడితో ఎస్పీ


జాతీయజెండాను ఎగురవేసి వందన సమర్పణ చేస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్, ఎస్పీ మలికాగర్గ్

సాక్షి ప్రతినిధి, ఒంగోలు: ''సంక్షేమం..అభివృద్ధి రెండు కళ్లు..ప్రతి ఇంటా సంతోషాలు వెల్లి విరిసేలా పాలన అందిస్తున్నాం'' అని కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ ఉద్ఘాటించారు. ప్రతి పేద కుటుంబం ఆర్థిక అభివృద్ధే ధ్యేయంగా అడుగులు ముందుకు వేస్తున్నామన్నారు. స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో శుక్రవారం 75వ గణతంత్ర దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ దినేష్ కుమార్, ఎస్పీ మల్లికాగర్గ్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. తొలుత పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం కలెక్టర్ దినేష్‌కుమార్ జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. జిల్లా సమగ్రాభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామన్నారు. ప్రధానంగా పేదలకు సొంతింటి కల నెరవేర్చేందుకు, పేద పిల్లల చదువుల కోసం, ఉన్నత విద్యను అభ్యసించే విధంగా ప్రణాళికలు రూపొందించామన్నారు. ఏ ఒక్కరూ వైద్యం కోసం ఇబ్బంది పడకూడదన్న ప్రధాన ధ్యేయంగా ప్రభుత్వం పాలన సాగిస్తోందని వెల్లడించారు. జిల్లాలోని 719 గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ప్రభుత్వం అందించే ఫలాలను నేరుగా ప్రజల ముంగిటకు చేరుస్తున్నామన్నారు. సమస్యలపై ప్రజల నుంచి అందిన వినతులను సత్వరమే పరిష్కరించేందుకు ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలో స్పందన కార్యక్రమంతో పాటు ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక స్పందన, నియోజకవర్గ స్థాయి, మండల స్థాయి స్పందన కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా వచ్చిన 21,498 దరఖాస్తుల్లో 99.6 శాతం పరిష్కరించామన్నారు. 14,32,349 **హెక్టార్ల విస్తీర్ణంలో విస్తరించి** ఉన్న జిల్లాను అన్ని **రంగాల్లో అభివృద్ధి చేసే దిశ**గా అడుగులు వేస్తున్నామని పేర్కొన్నారు. జగనన్న భూ రక్ష పథకంలో భాగంగా 30 లక్షల సర్వే రాళ్లను రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు సరఫరా చేశామని తెలిపారు. 955 ఎకరాల భూమిని 838 మంది లబ్ధిదారులకు ఇచ్చేందుకు జిల్లా స్థాయి అసైన్‌మెంట్ కమిటీ ఆమోదించిందన్నారు. అసైన్‌మెంట్ భూములు, ఇనాం భూములు ఫ్రీ హోల్డ్ చేశారని, 37,615 ఎకరాల చుక్కల భూములను జీఓ ఎంఎస్-111 ప్రకారం నిషేధిత భూముల నుంచి తొలగించామని వివరించారు. వెలిగొండ ప్రాజెక్టుకు సంబంధించి రెండో సొరంగాన్ని కూడా పూర్తి చేయడం ద్వారా నల్లమల సాగర్ జలాశయానికి నీటిని నింపేందుకు వీలు ఏర్పడిందన్నారు. ఇప్పటి వరకు రూ.5974 కోట్లు ఖర్చు చేశామన్నారు. వైఎస్ఆర్ జలకళ కింద ఇప్పటి వరకు 1774 బోర్లు మంజూరు చేసి రూ.7.17 కోట్లు ఖర్చుచేసి 2107 మంది లబ్ధిదారులకు ప్రయోజనం చేకూర్చామన్నారు. జిల్లాలోని 1,72,852 వ్యవసాయ కనెక్షన్లకు 537 ఎలక్ట్రికల్ ఫీడర్ల ద్వారా పగటి పూట 9 గంటల పాటు వ్యవసాయానికి విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు. జిల్లాలోని 616 రైతు భరోసా కేంద్రాల్లో కస్టం హైరింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి రూ.21 కోట్లు రాయితీతో రూ.57 కోట్ల విలువైన వ్యవసాయ యంత్ర పరికరాలు అందించామన్నారు. వైఎస్సార్ రైతు భరోసా-పీఎం కిసాన్, వైఎస్సార్ ఉచిత పంటల బీమా, వైఎస్సార్ సున్నావడ్డీ పంట రుణాలతో పాటు అనేక పథకాల కింద రైతులను అండగా నిలుస్తున్నామని తెలిపారు. ఉద్యాన పంటలను ప్రోత్సహిస్తున్నామని, జగనన్న పాల వెల్లువ కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా అమలు చేసేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. కొత్తపట్నం మండలంలోని సముద్ర తీరంలో రూ.392 కోట్లతో ఫిషింగ్ హార్బర్ ఏర్పాటు ప్రక్రియ టెండర్ దశలో ఉందన్నారు. స్వామిత్వ పథకంలో జిల్లాలోని ఇళ్లు లేదా ఖాళీ స్థలాలకు సంబంధించి 20 గ్రామాల్లో సర్వే పూర్తయిందని మరో 35 గ్రామాల్లో జరుగుతుందన్నారు. జిల్లాలో 25 ప్రధాన పరిశ్రమలు, 2641 ఎంఎస్ఎంఈల ద్వారా రూ.6162 కోట్లు వెచ్చించటం ద్వారా 30 వేల మందికి ఉపాధి అవకాశాలు లభించాయన్నారు. ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు ద్వారా 11,204 మంది ఉపాధి పొందుతున్నారన్నారు. జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం ద్వారా రెవెన్యూ గ్రామాల్లో రీ సర్వే చేయటానికి ప్రణాళిక రూపొందించామన్నారు. 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు కెరీర్ గైడెన్స్‌లో భాగంగా మార్గదర్శిని కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వివరించారు. నైపుణ్యాభివృద్ధి ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తున్నామని పేర్కొన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా కంటి పరీక్షలు, కాటరాక్ట్ సర్జరీలు చేస్తున్నామని, వైఎస్ఆర్ ఆరోగ్య శ్రీ పథకంలో 2023-24 సంవత్సరంలో ఇప్పటి వరకు 46,256 మందికి రూ.108 కోట్లు వెచ్చించి ఆపరేషన్లు చేయించామని పేర్కొన్నారు. జల జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ కుళాయి ఏర్పాటు చేస్తున్నామని, అమృత్ 2.0 ద్వారా ఒంగోలు నగరంతో పాటు దర్శి నగర పంచాయతీ పరిధిలో రూ.121 కోట్లతో కొత్త వాటర్ గ్రిడ్ ఏర్పాటు చేయటానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 84,873 మందికి పట్టాలు ఇచ్చారని, గృహాల నిర్మాణాలకు గాను రూ.1332 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. 616 లేఅవుట్లలో జగనన్న కాలనీల నిర్మాణం జోరుగా సాగుతున్నాయన్నారు. జిల్లాలో జాతీయ రహదారులు, రాష్ట్రీయ రహదారులు, జిల్లా రహదారుల నిర్మాణం వేగవంతంగా జరుగుతోందన్నారు. త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఓటర్ల జాబితాను కూడా ప్రకటించినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎస్పీ మలికాగర్గ్, జాయింట్ కలెక్టర్ కే.శ్రీనివాస్, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఎంఎల్‌సీ పోతుల సునీత, మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, ఏఎస్పీలు కే.నాగేశ్వరరావుతో పాటు పలువురు జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.


సాంస్కృతిక కార్యక్రమాలను తిలకిస్తున్న ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, కలెక్టర్ దినేష్‌కుమార్, ఎస్పీ మలికాగర్గ్, జేసీ కె.శ్రీనివాసులు తదితరులు


దేశభక్తి గీతానికి డాన్స్ చేస్తున్న అపెక్స్ స్కూల్ విద్యార్థినులు


లంబాడీ సంప్రదాయ నృత్యం చేస్తున్న ఒంగోలు సంతపేట సోషల్ వెల్ఫేర్ హాస్టల్ విద్యార్థినులు

ఆకట్టుకున్న శకటాలు

ఒంగోలు సబర్బన్: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ప్రభుత్వ విభాగాలకు చెందిన శకటాల ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. మొదటగా మెప్మా, వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, ఏపీఎంఐపీ, గృహ నిర్మాణ శాఖ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, రవాణా శాఖలు అములు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన శకటాలను ప్రదర్శించారు. శకటాలలో వ్యవసాయ, ఉద్యాన శాఖ, ఏపీఎంఐపీ శాఖలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన శకటానికి మొదటి బహుమతి, గృహ నిర్మాణ శాఖ శకటానికి రెండో బహుమతి, వైద్య, ఆరోగ్య శాఖ శకటానికి తృతీయ బహుమతి లభించింది. దీంతో సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్ జ్ఞాపికలు అందజేశారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు...

అలా పాఠశాలల, వివిధ గిరిజన, సాంఘిక సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో చిన్నారులు ప్రదర్శించిన ప్రదర్శనలు అందరినీ అలరించాయి. డ్రీమ్స్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన తుజే సలాం పాటకు వేసిన నృత్యానికి మొదటి బహుమతి దక్కింది. డీడీ ట్రైబల్ వెల్ఫేర్ విద్యార్థుల ప్రదర్శనకు రెండో బహుమతి, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ విద్యార్థులు ప్రదర్శించిన సుగాలి డాన్స్‌కు తృతీయ బహుమతి లభించాయి. వీరితో పాటు వివిధ పాఠశాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.


దేశభక్తి గీతానికి డాన్స్ చేస్తున్న శ్రీసూర్య స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు

ఆకట్టుకున్న స్టాల్స్..

పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ప్రభుత్వ విభాగాలకు చెందని స్టాల్స్ అందర్నీ ఆకట్టుకున్నాయి. విద్యా శాఖ ఏర్పాటు చేసిన స్టాల్‌కు మొదటి బహుమతి లభించింది. అటవీ శాఖ ఏర్పాటు చేసిన స్టాల్‌కు రెండో బహుమతి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఏర్పాటు చేసిన స్టాల్‌కు తృతీయ బహుమతి లభించింది. మొత్తం వివిధ ప్రభుత్వ విభాగాలకు చెందిన 18 స్టాళ్లు ఏర్పాటు చేశారు. అన్ని స్టాళ్లను గణతంత్ర వేడుకలకు వచ్చిన ప్రజలు ఆసక్తిగా తిలకించారు.


నవరత్నాల ముగ్గును తిలకిస్తున్న అధికారులు


వ్యవసాయ,ఉద్యాన, ఏపీఎంఐపీ శకటం


జిల్లా గృహనిర్మాణ సంస్థ శకటం


జిల్లా వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ శకటం


జిల్లా విద్యాశాఖ, సమగ్రశిక్ష శకటం


జిల్లా రవాణాశాఖ శకటం


జిల్లా గ్రామీణాభివృద్ధి, వైఎస్సార్ క్రాంతిపథం శకటం


ఒంగోలు నగరపాలకసంస్థ శకటం


జిల్లా నీటియాజమాన్య సంస్థ శకటం

వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మువ్వన్నెల రెపరెపలు

ఒంగోలు: స్థానిక వైఎస్సార్ సీపీ జిల్లా కార్యాలయంలో జాతీయ జెండా రెపరెపలాడింది. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ జెండాను స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి సంయుక్తంగా ఎగురవేశారు. అనంతరం పార్టీ కార్యాలయంలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వంటి మహనీయుల మార్గదర్శకత్వంలో రూపొందిన మన రాజ్యాంగం ప్రపంచ దేశాల్లోని అనేక రాజ్యాంగాలకన్నా మిన్నగా నిలబడిందన్నారు. మారుతున్న కాలానికి తగ్గట్లుగా సవరణలు చేసుకుంటూ ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత పటిష్టం చేసుకోగలుగుతున్నామని చెప్పారు. భారత రాజ్యాంగం ఒక పవిత్ర గ్రంథమని, దానిని పటిష్టంగా రూపొందించడం వల్లే నేటికీ దేశ సమగ్రతకు భంగం ఏమాత్రం కలగకుండా కొనసాగుతోందన్నారు. రాజ్యాంగం దేశంలో నివసించే పౌరులందరికీ స్వేచ్ఛ, సమానత్వం, ప్రాథమిక హక్కులు వంటివి అనేకం కల్పించిందన్నారు. అటువంటి రాజ్యాంగాన్ని రచించిన అంబేడ్కర్ వంటి మహనీయులను నిత్యం స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఎంఎల్‌సీ పోతుల సునీత, నగర మేయర్ గంగాడ సుజాత, వైఎస్సార్ సీపీ నగర కన్వీనర్ కటారి శంకర్, ఒనుడా చైర్‌పర్సన్ సింగరాజు మీనాకుమారి, జిల్లా ఉపాధ్యక్షుడు బాలిశెట్టి నాగేశ్వరరావు, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు తమ్మినేని మాధవి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైరెడ్డి అరుణ, రాష్ట్ర కార్యదర్శులు లీలాకుమారి, బత్తుల ప్రమీల, జోనల్ ఇన్‌చార్జి బడుగు ఇందిర, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గోలి తిరుపతిరావు, పీడీసీసీ బ్యాంకు చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, మాజీ శాసనసభ్యులు కసుకుర్తి ఆదెన్న, ఏపీసీపీడీసీఎల్ డైరెక్టర్ జిల్లెళ్లమూడి రమాదేవి, మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి కావూరి సుశీల, రాష్ట్ర కార్యదర్శి చింతగుంట్ల సువర్ణ, జగనన్న ఫౌండేషన్ అధ్యక్షులు వారా వీర్రాజు, చాత్తాడ శ్రీవైష్ణవ కార్పొరేషన్ చైర్మన్ టి.మనోజ్‌కుమార్, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు, రాష్ట్ర, జిల్లా, నగర వైఎస్సార్‌సీపీ ట్రేడ్ విభాగం అధ్యక్షులు గోవర్ధన్‌రెడ్డి, తదితరులు పాల్గొని జాతీయ జెండాకు గౌరవ వందనం చేశారు.


వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బాలినేని శ్రీనివాసరెడ్డి, మాగుంట శ్రీనివాసులరెడ్డి, పోతుల సునీత, జంకె వెంకటరెడ్డి, వైఎం ప్రసాదరెడ్డి, గంగాడ సుజాత, పార్టీ నాయకులు





ఉత్తమ సేవలకు ప్రశంస

ఒంగోలు సబర్బన్: జిల్లాలో వివిధ ప్రభుత్వ విభాగాల్లో పనిచేస్తూ ఉత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లా అధికారులు, సిబ్బందికి కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ ప్రశంస పత్రాలు అందజేశారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఒంగోలులోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో మొత్తం 78 విభాగాలకు చెందిన 539 మందికి ప్రశంస పత్రాలు అందజేసి అభినందించారు. వీరిలో జిల్లా అధికారులు 20 మంది, కలెక్టరేట్‌లో పనిచేస్తున్న 28 మంది, పోలీస్ శాఖకు చెందిన 60 మంది, రెవెన్యూ శాఖ నుంచి 30 మంది, ఎన్నికల విభాగంలో పనిచేస్తున్న 13 మంది, మెడికల్ అండ్ హెల్త్ నుంచి 34 మంది, ఎస్సీ వెల్ఫేర్‌లో 20 మంది.. ఇలా పలు విభాగాల సిబ్బందికి ప్రశంస పత్రాలు దక్కాయి.

దిశ పోలీస్ స్టేషన్ హెడ్‌కానిస్టేబుల్ అమ్మిశెట్టి సత్యంను ఉత్తమ సేవా పతకం వరించింది. సేవా పథకాలు అందుకున్న వారిలో మార్కాపురం సీసీఎస్ ఎస్సై జమ్ముల కృష్ణుడు, ఏఆర్ హెడ్‌కానిస్టేబుళ్లు సుగ్రీవ గంగాధర్‌రావు, ఉప్పలపాటి ఐసయ్య, కంభం ఏఎస్సై చిన వెంకటనారాయణ, ఒంగోలు సీసీఎస్ ఏఎస్సై సాతల నాగేశ్వరరావు ఉన్నారు.





కలెక్టర్ దినేష్‌కుమార్ నుంచి ప్రశంస పత్రాలు అందుకుంటున్న రాహుల్‌మీనా(సబ్‌కలెక్టర్, మార్కాపురం), ఆర్.శ్రీలత(డీఆర్‌ఓ), పి.జాన్‌ఇర్విన్(ఆర్‌డీఓ, కనిగిరి), బి.నారదముని(సివిల్ సప్లయిస్ ఎస్‌డీసీ, విజిలెన్స్), కె.మాధురి(పీడీ, ఐసీడీఎస్), బి.జాలిరెడ్డి(జెడ్పీ సీఈఓ), ఈ.పేరయ్య(పీడీ,హౌసింగ్), ఆర్.సుశీల(డీటీసీ), జి.శ్రీనివాసులు(డీఎఫ్‌ఓ), పీవీ రమణ(పీడీ, ఏపీఎంఐపీ), డీఎస్‌ఎస్.కిషోర్‌బాబు(ఏడీ, సర్వే ల్యాండ్ రికార్డ్స్), జి.రాజేశ్వరి(డీఎస్‌డీఓ), పి.వరుణారెడ్డి(జిల్లా జైల్ సూపరింటెండెంట్), ఎన్.లక్ష్మానాయక్(జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి), ఎ.జ్ఞానేశ్వరి(డీఎంఓ), డీవీఎస్ నారాయణరావు(ఎంసీ, కనిగిరి), కె.హిమబిందు(ఒనుడా, పీఓ), సీహెచ్.హనుమంతరావు(జెడ్పీ డిప్యూటీ సీఈఓ), వి.విశ్వేశ్వరరావు(ఆర్‌డీఓ, ఒంగోలు), ఎస్.సుబ్బారావు(డీఎన్‌ఓ, మార్గదర్శిని), మధుసూదన్‌రావు, ఎన్.లక్ష్మీనారాయణ, ఎం.శ్రావణ్‌కుమార్(తహసీల్దార్లు), వి.శ్రీనివాసరావు(ట్రాఫిక్ డీఎస్పీ), ఎస్.జగదీష్(సీఐ), కె.వేణుగోపాల్(ఎస్‌ఐ), పున్నారావు(ఎస్‌ఐ), వి.మహేష్(ఎస్‌ఐ), ప్రసాద్(ఆర్‌ఎస్‌ఐ), ఎన్.రామచంద్రరావు(ఏఆర్ ఎస్‌ఐ), జి.శ్రీహరిరెడ్డి(ఆర్‌ఐ), డి.రమేష్‌బాబు(అగ్రికల్చర్ ఏడీ), పి.వెంకటసుబ్బయ్య(పశుసంవర్ధక శాఖ డీడీ), కె.బాలబ్రహ్మం(పశుసంవర్ధక శాఖ లైవ్‌స్టాక్ అధికారి), కె.వెంకటేశ్వరరావు(ఏఓ, ఇంటర్మీడియెట్ విద్య), వి.శ్రీనివాసరెడ్డి(ఏడీఎఫ్‌ఓ), ఎన్.శ్రీనివాసరావు(జైలర్), డాక్టర్ ఎం.భగవాన్‌నాయక్(అడిషనల్ డీఎంఈ), రసూల్‌జిలానీ, ఎస్.విజయ్‌కుమార్(108 డీఎంలు), వీరాంజనేయులు(ఒంగోలు అసిస్టెంట్ కమిషనర్), ఎం.దేవిక(ఎస్‌ఐ, సెబ్), వాణి సురేఖ(ఏడీ, స్కూల్‌ఎడ్యుకేషన్), బి.అమర్‌నాయక్(ఆర్‌టీఓ, మార్కాపురం)

క్లుప్తంగా

వివాహిత ఆత్మహత్య



మృతి చెందిన మహాలక్ష్మి

మార్కాపురం రూరల్: కుటుంబ పోషణ భారమై వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని జమ్మనపల్లి గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. రూరల్ ఎస్సై వెంకటేశ్వరనాయక్ కథనం ప్రకారం.. గంజి మహాలక్ష్మి(37) భర్త చెన్నారెడ్డి అనారోగ్యంతో ఏడేళ్ల క్రితం మృతి చెందారు. కుటుంబ పోషణ భారమవడంతో మానసికంగా కుంగిపోయి ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలికి ఇద్దరు మగపిల్లలు ఉన్నారు. సంఘటన స్థలాన్ని సీఐ ఆవుల వెంకటేశ్వర్లు, రూరల్ ఎస్సై వెంకటేశ్వర నాయక్, ఏఎస్సై శ్రీనివాసరావు పరిశీలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్బీకేలో కంప్యూటర్, టీవీ చోరీ



వేలిముద్రలు సేకరిస్తున్న క్లూస్ టీం

కురిచేడు: రైతు భరోసా కేంద్రంలో దొంగలు చోరీకి పాల్పడిన ఘటన కురిచేడు మండలం పొట్లపాడు గ్రామంలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. ఎంపీఈఓ రామాంజనేయులు కథనం ప్రకారం.. ఆర్బీకేకు నూతనంగా కంప్యూటర్, ఎల్‌ఈడీ టీవీ, పాలవెల్లువ పథకానికి సంబంధించి హెచ్‌పీ లేజర్ జెట్ ప్రింటర్ ప్రభుత్వం సరఫరా చేసింది. వాటిని శుక్రవారం ఇన్‌స్టాల్ చేయాల్సి ఉండగా గురువారం రాత్రి దొంగలు కంప్యూటర్‌తో పాటు టీవీని కాజేశారు. ఎంపీఈఓ ఫిర్యాదు మేరకు సంఘటనా స్థలాన్ని ఎస్సై ఎం.దేవకుమార్ పరిశీలించారు. క్లూస్ టీంతో ఆధారాలు సేకరించారు. నూతన సామగ్రి ఆర్బీకేకు వచ్చిన రోజే చోరీ కావడంతో బాగా తెలిసిన వారి పని అయ్యుంటుందని గ్రామస్తులు అనుమానిస్తున్నారు.

101 మద్యం సీసాలు సీజ్

- ముగ్గురు నిందితులు అరెస్టు

సింగరాయకొండ: గణతంత్ర దినోత్సవం రోజున అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ముగ్గురిని అదుపులోకి తీసుకుని వారి నుంచి 101 క్వార్టర్ సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు సెబ్ సీఐ ఆర్.నరహరి తెలిపారు. స్థానిక కందుకూరు రోడ్డు సెంటర్‌లో దేపూరి కొండలరావు నుంచి 10 సీసాలు, పాకలలో వాటుపల్లి అమేనియా నుంచి 81 సీసాలు, మద్యం దుకాణం సేల్స్‌మన్ వల్లభనేని రమేష్ వద్ద 10 సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. నిందితులను కోర్టులో హాజరుపరచనున్నట్లు చెప్పారు.

హక్కులతోపాటు బాధ్యత ముఖ్యం

ఒంగోలు: దేశంలోని ప్రతి పౌరుడు హక్కులతోపాటు బాధ్యతలు తెలుసుకుని మసలుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.భారతి పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక జిల్లా కోర్టు భవనాల సముదాయం ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అదనపు జిల్లా న్యాయమూర్తులు అమ్మనరాజా, సోమశేఖర్, సీనియర్ సివిల్ న్యాయమూర్తులు, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, జూనియర్ సివిల్ న్యాయమూర్తులు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

డీపీఓలో గణతంత్ర వేడుకలు

ఒంగోలు సబర్బన్: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయం(డీపీఓ)లో జాతీయ జెండాను ఎస్పీ మలికాగర్గ్ ఆవిష్కరించారు. కార్యాలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం భారత రాజ్యాంగ ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో ఏఎస్పీ కె.నాగేశ్వరరావు, ఎస్బీ డీఎస్పీ బి.మరియదాస్, ఒంగోలు డీఎస్పీ వి.నారాయణస్వామి రెడ్డి, డీఎస్పీలు, సీఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

పీటీసీలో..

పోలీస్ ట్రైనింగ్ కాలేజీ(పీటీసీ)లో ప్రిన్సిపాల్, ఏఆర్ ఎస్పీ దామోదర్ జాతీయ జెండా ఎగురవేశారు. విధుల్లో ప్రతిభ చాటిన సిబ్బందికి ప్రశంస పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్స్‌పాల్‌తో పాటు డీఎస్పీలు, ఆర్ఐలు, సీఐలు, ఎస్సైలు, ఆర్ఎస్సైలు పాల్గొన్నారు.

జిల్లా కారాగారంలో..

ఒంగోలులోని జిల్లా జైలులో జాతీయ జెండాను జైలు సూపరింటెండెంట్ పి.వరుణారెడ్డి ఆవిష్కరించారు. రాజ్యాంగ రచయితల చిత్రపటాలు, జాతిపిత గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. సిబ్బంది వి.రమేష్, జైలర్ ఎస్.షాలీమ్ రాజు, వార్డర్ ఐ.రామ సుబ్బారెడ్డి, జి.తిరుమల రావుకు గుంటూరు రేంజ్ కారాగార ఉప శాఖాధికారి నగదు రివార్డులు ప్రకటించినట్లు తెలిపారు. కాగా జైలర్‌తో పాటు జైలు వైద్యాధికారి కేఎస్‌వీఎస్ బ్రహ్మతేజ, ఫ్యాన్ వార్డర్ ఎస్‌కే శ్రీనివాసరావు, డేటా ఎంట్రీ ఆపరేటర్ డి.సాయి శ్రావ్య కలెక్టర్ నుంచి ప్రశంస పత్రాలు దక్కాయి.



జిల్లా కోర్టు ఆవరణలో తిరంగాకు సెల్యూట్ చేస్తున్న జిల్లా జడ్జి భారతి తదితరులు



డీపీఓలో జెండా ఎగురవేస్తున్న ఎస్పీ మలికా గర్గ్



జిల్లా జైలులో జాతీయ జెండాను ఎగురవేసిన జైలు సూపరింటెండెంట్ పి.వరుణా రెడ్డి



పీటీసీలో జెండా వందనం చేస్తున్న ప్రిన్సిపాల్, ఏఆర్ ఎస్పీ దామోదర్, ఇతర పోలీస్ అధికారులు

ఉత్సాహంగా ఎట్ హోం

- హాజరైన ఎంపీ మాగుంట, ఎస్పీ మలికాగర్గ్, ఇతర అధికారులు



ఎట్‌హోం విందులో పాల్గొన్న కలెక్టర్ దినేష్‌కుమార్, ఎంపీ మాగుంట, ఎస్పీ మలికా గర్గ్, జేసీ శ్రీనివాసరావు, ఇతర జిల్లా అధికారులు

ఒంగోలు అర్బన్: గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం రాత్రి నిర్వహించిన ఎట్ హోం కార్యక్రమం ఆద్యంతం ఉత్సాహంగా సాగింది. కార్యక్రమంలో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎస్పీ మలికాగర్గ్, జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు, డీఆర్ఓ శ్రీలత, మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, ఒంగోలు, కనిగిరి ఆర్డీఓలు విశ్వేశ్వరరావు, జాన్‌ఇర్విన్ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు తిలకిస్తూ అధికారులంతా ఉత్సాహంగా గడిపారు. కార్యక్రమానికి హాజరైన వారిని కలెక్టర్ స్వయంగా ఆహ్వానించారు. అతిథులకు వివిధ రకాల అల్పాహారాలు, తేనీరు అందించారు. సంగీత విభావరిలో ఎంపీ మాగుంట ప్రత్యేకంగా హిందీ పాట పాడి ఉత్సాహపరిచారు. విధి నిర్వహణలో నిరంతరం తలమునకలయ్యే అధికారులు ఎట్ హోంలో ఉల్లాసంగా కనిపించారు. రానున్న మూడు నెలలు మరింత ఉత్సాహంతో పనిచేసి ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ కోరారు. పోస్టల్, టెలిఫోన్, రైల్వే శాఖల అధికారులతో పాటు జిల్లా అధికారులంతా పాల్గొన్నారు.

నయవంచకుడు చంద్రబాబు



తాటిపర్తి చంద్రశేఖర్‌ను సన్మానిస్తున్న ముస్లిం పెద్దలు

- ముస్లింలకు బాబు చేసింది ఏమీలేదు
- ఉప ముఖ్యమంత్రి పదవి ఇచ్చి గౌరవించింది జగనన్న
- వైఎస్సార్ సీపీ వైపాలెం ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్

యర్రగొండపాలెం: టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు నయవంచకుడని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనార్టీలను ఓటు బ్యాంకుగా వాడుకుని వదలేశాడని వైఎస్సార్ సీపీ వైపాలెం నియోజకవర్గ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ విమర్శించారు. శుక్రవారం స్థానిక తాటిపర్తి క్యాంపు కార్యాలయంలో మండల ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వైఎస్సార్ సీపీ అధికారం చేపట్టగానే అంజాద్‌బాషాకు ఉపముఖ్యమంత్రి పదవీ ఇచ్చి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గౌరవించారని, ముస్లింలకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించింది వైఎస్సార్ హయాంలోనే అని గుర్తు చేశారు. రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ముస్లింల అభ్యున్నతికి కృషి చేశారని, షాదీఖానాలు, ఖబరస్థాన్ల అభివృద్ధికి నిధులు కేటాయించారన్నారు. గతంలో ఏమైనా పొరపాట్లు జరిగి ఉంటే సరిదిద్దుకుంటామని చెప్పారు. ముస్లింల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని, అవసరమైతే సొంత నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. తనకు మద్దతు ఇవ్వాలని ముస్లిం మైనారిటీ నేతలను కోరారు. ముందుగా ముస్లిం పెద్దలు చంద్రశేఖర్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ముస్లిం పెద్దలు షేక్.అమీన్‌సాహెబ్, మహమ్మద్ హుసేన్, జుబేర్, సయ్యద్ హుసేన్, ఖాదర్‌బేగ్, సయ్యద్ అమానుల్లా, షేక్ ఫజుల్, షేక్.ముస్తఫా, షేక్ కాశిం పీరా, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ షాబీర్‌బాషా, సచివాలయాల మండల కన్వీనర్ సయ్యద్ జబీవుల్లా, పెద్దదోర్నాల ఉప సర్పంచ్ డి.రసూల్ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ సాంస్కృతిక విభాగం, ఎస్టీ సెల్ నాయకుల నియామకం



ఒంగోలు: వైఎస్సార్ సీపీ జిల్లా సాంస్కృతిక విభాగం, ఎస్టీ సెల్ కమిటీలను ఆ పార్టీ అధినేత, సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నియమించినట్లు కేంద్ర కార్యాలయం శుక్రవారం ప్రకటించింది. సాంస్కృతిక విభాగంలో 35 మందిని, ఎస్టీ విభాగంలో 32 మందిని నియమించారు.

సాంస్కృతిక విభాగం :

అధ్యక్షుడిగా షేక్ సైదా(దర్శి), ఉపాధ్యక్షులు ఎం.శాంతారావు, ఫణిదపు సుధాకర్(ఒంగోలు), పాశం జయసింహ(దర్శి), ప్రధాన కార్యదర్శులు అందె సుబ్బారెడ్డి(దర్శి), రావులపల్లి నాగేశ్వరరావు(ఒంగోలు), ఏల్లూరి హేమకుమారి(సంతనూతలపాడు), పాటిబండ్ల కమలాకరరావు(కొండపి), మారెడ్డి వీరారెడ్డి(సంతనూతలపాడు), బేతంశెట్టి హరిబాబు(ఒంగోలు), కార్యదర్శులుగా అనుగోడు వెంకట నారాయణ(దర్శి), వలేటి బాలబ్రహ్మం, బొగ్గవరపు వెంకటేశ్వరరావు(ఒంగోలు), పాకల శ్రీనివాసరావు, కొమ్ము సింగయ్య(కొండపి), కుండా లింగయ్య, కందుల డేనియేల్(సంతనూతలపాడు), నిమ్మల సూర్యం(మార్కాపురం), చిలకచర్ల రమణయ్య(కనిగిరి), మోదుకూరి నాగేశ్వరరావు(ఒంగోలు), పాలూరి శ్రీనివాసులురెడ్డి(కొండపి), కమ్మరి రాజుఆచారి(గిద్దలూరు), కొప్పోలు వెంకటేశ్వర్లు, బండారు మల్లిఖార్జున్(ఒంగోలు), చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు(కొండపి), సంయుక్త కార్యదర్శులుగా బుర్రా అంజయ్య, ఊటుకూరి బ్రహ్మానందస్వామి, నూతలపాటి పొత్తులూరి, మెట్టల శ్యాంబాబు(కొండపి), మెడబలిమి కోటేశ్వరరావు, కంజుల లక్ష్మణ్‌రెడ్డి(సంతనూతలపాడు), బంకా వెంకటేశ్వర్లు, కనుమూరి ఏసురాజు, షేక్ కరిముల్లా(ఒంగోలు), దేవండ్ల హైమావతి(దర్శి).

ఎస్టీ విభాగం :

అధ్యక్షుడిగా పత్లావత్ రాములు నాయక్(వై.పాలెం), ఉపాధ్యక్షులుగా ఎస్.శ్రీనివాసులు(గిద్దలూరు), సైదా నాయక్(ఒంగోలు), ప్రధాన కార్యదర్శులుగా రావూరి వెంకట రమేష్‌బాబు(ఒంగోలు), లాలూ నాయక్(వై.పాలెం), శ్రీరాం సతీష్(కనిగిరి), దాసు శ్రీనివాసరావు(కొండపి), దేవరకొండ రాంబాబు(సంతనూతలపాడు), భుక్యా శేఖర్ నాయక్(గిద్దలూరు), కార్యదర్శులుగా నల్లమోతు రాంబాబు, పాలపర్తి రవికుమార్(ఒంగోలు), ఆర్.బాలూ నాయక్, కుడుముల అంజయ్య(వై.పాలెం), రావూరి అంజయ్య, ఇండ్ల రామకృష్ణ(కనిగిరి), ఇండ్ల శీనమ్మ, పొట్లూరి శ్రీనివాసులు(కొండపి), గ్రంథం హరిబాబు, పూనూరి సునీల్(సంతనూతలపాడు), నాగూరి లక్ష్మణ్‌రావు, భిలావత్ లక్ష్మానాయక్(గిద్దలూరు), నంబూరి రమేష్(ఒంగోలు), నల్లబోతుల భాస్కర్, డి.చంద్రానాయక్(వై.పాలెం), శివరాం రాజేష్, ఇండ్ల పోలయ్య(కనిగిరి), పొన్నరసు నాసరయ్య, ఇండ్ల సుజాత(కొండపి), దేవరకొండ ఏడుకొండలు, దేవరకొండ లింగారావు(సంతనూతలపాడు), మూఢా లక్ష్మీ నారాయణ నాయక్, కేతావత్ జయరాములు నాయక్(గిద్దలూరు).

గణమైన వేడుక



కలెక్టర్, ఎస్పీ నుంచి సాంస్కృతిక ప్రదర్శనలో ప్రథమ బహుమతి అందుకుంటున్న ఒంగోలు డ్రీమ్స్ స్కూల్ విద్యార్థినులు

గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఒంగోలులోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో వేడుకలు ఆద్యంతం ఉత్సాహ భరితంగా సాగాయి. సాంస్కృతిక ప్రదర్శనలో విజేతలకు బహుమతులు అందజేశారు.

– సాక్షి ఒంగోలు



పామును స్పృశిస్తున్న ఎంపీ మాగుంట



సాంస్కృతిక ప్రదర్శనలో ద్వితీయ బహుమతి అందుకుంటున్న దోర్నాల సోషల్ వెల్ఫేర్ ఈఎంఆర్ స్కూల్ విద్యార్థినులు



స్టాళ్లను తిలకిస్తున్న విద్యార్థులు, ప్రజలు